దేశానికి ఆదర్శం సచివాలయ వ్యవస్థ

- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలే లక్ష్యం
- గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



కళ్యాణదుర్గం: మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్



బొమ్మనహాళ్: దర్గాహొన్నూరులో సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో అమలవుతున్న సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. మండలంలోని మంగళకుంటలో గురువారం సాయంత్రం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిపై ఆరా తీశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పథకాలు అందించిన విషయాన్ని మర్చిపోకూడదన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు అండ్ కో తిరిగి మీ వద్దకు వస్తారన్నారు. అమలు కాని హామీలను, కల్లబొల్లి మాటలను చెబుతారని, అలాంటి పగటి వేషగాళ్లకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. అంతకు ముందు మంత్రికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొమ్మన్న, ఎంపీపీ మారుతమ్మ, సచివాలయాల కన్వీనర్ భట్టువానిపల్లి అంజి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, డైరెక్టర్ బ్రహ్మయ్య, సర్పంచులు సోమశేఖర్, బాపూజీ, నగేష్ నాయక్, ఎంపీటీసీ ధనుంజయ, నాయకులు భాస్కర్‌రెడ్డి, శివలింగారెడ్డి, మారెప్ప, మాధవయ్య, బి.మారెప్ప, వెంకటేశప్ప, నాగరాజు, శీనప్ప, వలి, మల్లేశు, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల మనసు గెలుచుకున్న ప్రభుత్వం

బొమ్మనహాళ్: పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల మనసు గెలుచుకుందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఉదయం మండలంలోని దర్గాహొన్నూరు-1 గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్ కాపు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి గత నాలుగేళ్లలో ప్రభుత్వం పథకాల రూపంలో ప్రతి ఇంటికి చేకూరిన లబ్ధిని వివరించారు. స్థానికులు విప్ దృష్టికి తెచ్చిన సమస్యలను సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారుల ద్వారా పరిష్కర మార్గం చూపారు. అనంతరం విప్ మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా తప్పుడు ఆరోపణలు చేస్తూ వైఎస్సార్‌సీపీ సర్కారుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నదేనన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించి, మరోసారి జగనన్నను సీఎం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భోగనగౌడ్, జెడ్పీటీసీ నీలవేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు నాగరత్నమ్మ, రమేష్, సర్పంచ్ శంకుతలమ్మ, ఎంపీటీసీ రామకృష్ణ, కోఆప్షన్ మెంబర్ మాబుసాబ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వన్నల్లి రామాంజనేయులు, మనోహర్‌శెట్టి, ఆనంద్‌రెడ్డి, నుంకేష్, బడిగే వన్నూరుస్వామి, జలేందర్, జయరామ్ రెడ్డి, వన్నూరుస్వామి, గాదిలింగ, జి. నాయుడు, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ వ్యభిచారి చంద్రబాబు: విప్

డి హీరేహాళ్ (రాయదుర్గం): టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యభిచారి అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విమర్శించారు. డి హీరేహాళ్ మండలంలోని మడేనహళ్లిలో గురువారం సాయంత్రం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. విప్ ప్రతి ఇంటికీ వెళ్లి ఈ నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిపై వివరిస్తూ బ్రోచర్ కార్డు అందజేశారు. ఈ సందర్భంగా విప్ కాపు మాట్లాడారు.. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకోవడమే తప్పా రాజకీయ పొత్తులేనిదే చంద్రబాబు ముందుకు కదలలేడన్నారు. దీనిబట్టి చూస్తే రాష్ట్రంలో టీడీపీ పరిస్థితి దింపుడు కల్లంగా మారిపోయిందన్నారు. 175 కు 175 స్థానాల్లో టీడీపీకి అభ్యర్థులను పెట్టే దమ్ములేదని ఘాటుగా సందించారు. ప్రజల ఆశీస్సులు సీఎం జగన్‌కు మాత్రమే ఉన్నాయన్నారు. గడప గడపకూ కార్యక్రమానికి వస్తున్న ఆదరణచూసి మాజీ మంత్రి కాలవ జీర్ణించుకోలే పోతున్నాడని విప్ మండిపడ్డారు. ఈ కారణంగా టీడీపీ మూకలను రెచ్చగొట్టి తమపై దాడులకు ప్రేరేపిస్తున్నాడన్నారు. కాలవా..? నీకు ఒక్కటే చెపుతున్నా.. నీకు ఓటేసిన వాళ్లకు సైతం వివక్షతన్నదే చూపకుండా పథకాలందించాం. ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. నీవు, నీ టీడీపీ నాయకులు కొందరు మాత్రమే కడుపు మంటతో రగిలిపోతున్నారు. తిన్నింటి ఆవాసాలు లెక్కకట్టేలా చేస్తున్నారు. ఇలా చేస్తే ప్రజలే తిరగబడే రోజులు వస్తాయని హితవుపలికారు. దమ్ముంటే నీ హయంలో ఎక్కడైనా ఇలాంటి పథకాలు అందించి ఉంటే చెప్పాలని సవాల్ విసిరారు. అనంతరం పట్టణంలోని 5వ వార్డు సచివాలయం వద్ద రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మెన్ కాపు భారతి వలంటీర్లను సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సర్పంచ్ బొమ్మన్న, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య తలెత్తకుండా చేస్తాం



సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

బ్రహ్మసముద్రం: రైతులు ,ప్రజలకు విద్యుత్ సమస్య తలెత్తకుండా చేస్తామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. గురువారం మండలంలోని రాయలదొడ్డి పంచాయతీలోని యనకల్లు గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించనున్న 33-11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు , ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మండలంలో యనకల్లు, మామడూరుకు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజురయ్యాయని, త్వరలో నిర్మాణం పూర్తి చేసి రైతులు, ప్రజలకు విద్యుత్ సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. గత టీడీపీ హయాంలో రైతులు లో ఓల్టేజ్ సమస్యలతో సతమతమయ్యారని గుర్తు చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రైతు సంక్షేమం సాధ్యమన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎకరం భూమిని విరాళంగా ఇచ్చిన యనకల్లు సర్పంచ్ రామ్మోహన్‌ను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్‌సీ సురేంద్ర , డీఈ శేషాద్రి శేఖర్ , ఏడీ శ్రీనివాసులునాయుడు, ఏఈ బాలచంద్ర, ఎంపీపీ చంద్రశేఖర రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు , వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాదరెడ్డి, అశోక్ రెడ్డి, సర్పంచ్‌లు రామ్మోహన్ , కవితమ్మ , ఆదినారాయణ రెడ్డి, గోవిందప్ప, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్, జిన్నా మల్లి, హనుమంతరెడ్డి, శంకరప్ప ఆదినారాయణ , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

'అమృత్ సరోవర్' పనులు వేగవంతం చేయండి



టి.వీరాపురంలో అమృత్ సరోవర్ పనులను పరిశీలిస్తున్న పీడీ వేణుగోపాల్ రెడ్డి

రాయదుర్గం రూరల్: మండలంలోని టి.వీరాపురం గ్రామం కొత్త చెరువులో చేపట్టిన అమృత్ సరోవర్ పనులను వేగవంతం చేయాలని ఉపాధి హామీ పీడీ వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గత ఏడాది జూన్ 3 న రూ.29,44,858 లతో చేపట్టిన అమృత్ సరోవర్ పనులను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కనీసం 20 శాతం పనులు కూడా పూర్తి చేయలేదని , కేంద్ర కమిటీ తనిఖీలకు వస్తే ఏమని సమాధానం చెప్పాలని ఆయన ఏపీడీ విజయ్ కుమార్ , ఏపీఓ నీరజలను ప్రశ్నించారు. ఉపాధి హామీ పనులంటే అంత నిర్లక్ష్యమా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలోపు పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొండయ్య, టెక్నికల్ అసిస్టెంట్ తిప్పయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందు ఉన్నారు.

వలంటీలర్ల పాత్ర అమోఘం



వలంటీర్లను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి

రాయదుర్గంటౌన్: ప్రజలకు విశేష సేవలు అందించిన వలంటీర్లను ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం ఘనంగా సత్కరించారు. ఆయా సచివాలయాల్లో వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులతో సన్మానించారు. 5వ వార్డులోని సచివాలయంలో జరిగిన కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, వైస్ చైర్మన్ వలిబాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాపు భారతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనలో వలంటీర్ల పాత్ర కీలకమన్నారు. పట్టణంలోని వివిధ సచివాలయాల్లో కౌన్సిలర్లు ఆధ్వర్యంలో వలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తున్నారు.


పేదలను అవమానిస్తే పుట్టగతులుండవ్



చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కణేకల్లు: పేదలకిచ్చే ఇంటిస్థలాలు సమాధులతో సమానమని, అవమానంగా మాట్లాడిన చంద్రబాబుకు పుట్టగతులుండవని మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డిలు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వమిచ్చే ఇంటి స్థలాలపై అనుచిత వ్యాఖ్యాలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం చంద్రబాబు దిష్టిబొమ్మను వైఎస్సార్‌సీపీ నాయకులు దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ పేదలకు మంచి చేస్తే చంద్రబాబు తట్టుకోలేక పోతున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే తిరుగుబాటు చేస్తారంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ పెద్దదేవర మాబుపీరా, మండల జేసీఎ కన్వీనర్ హనుమంతరావు, డాక్టర్ సోమన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు వేమన, కెనిగుంట రామిరెడ్డి, కుండా హనుమంతరెడ్డి, రామక్రిష్ణ, నేసే రఘు, సర్మస్, గోవర్ధన్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదికలో అవకతవకలు బహిర్గతం



సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న జిల్లా విజిలెన్స్ అధికారులు

కుందుర్పి: మండలంలో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు నిర్వహించిన ఉపాధి హామీ పథకం పనుల వివరాలపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించి, పనుల్లో అవకతవకలను తనిఖీ బృందం బహిర్గతం చేసింది. ఏడాది కాలంలో రూ.8.99 కోట్లకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎంపీడీఓ నారాయణస్వామి, ఏపీఓ రామచంద్ర తెలిపారు. ఇందులో ఆన్‌లైన్ సమస్యలు, మస్టర్ల నమోదు, కూలీల ఖాతాల పొరపాట్లు వల్ల రూ.56 వేలు అవకతవకలు చోటుచేసుకోగా సంబంధింత ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల నుంచి రూ.16 వేలు సత్వరం రికవరీ చేయగా మరో రూ.23 వేలు పెనాల్టీ రూపంలో వసూలు చేసినట్లు తెలిపారు. మిగిలిన రూ.40 వేలు వారం రోజుల్లో రికవరీ చేయాలని సంబంధిత సిబ్బందికి జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి సూచించారు. కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి వెంకటనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, సర్పంచ్ మారుతేశ్వరి ఉపాధి సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకులు వలంటీర్లు



వలంటీర్లను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

డి హీరేహాళ్(రాయదుర్గం): పేదల సంక్షేమం కోసం వలంటీర్లు నిస్వార్థంగా సేవలందిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. డి హీరేహాళ్ మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం వలంటీర్లకు వందన కార్యక్రమం చేపట్టారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమల్లోకి తీసుకొచ్చిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. విద్య, వైద్యం, ఆర్‌బీకే, సచివాలయం, వలంటీర్ల వ్యవస్థపై వివిధ దేశాల ప్రతినిధులు అధ్యాయనం కోసం ఏపీ వైపు క్యూకట్టారన్నారు. రాజకీయంగా కనుమరుగు తప్పదనే అక్కసుతో టీడీపీ నాయకులు వలంటీర్లపై కూడా కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలోకి వస్తే వలంటీర్లను తొలగిస్తాం, సచివాలయాలు రద్దు చేస్తామంటూ బీరాలు పలికే ఈ ద్రోహులకు 2024 ఎన్నికల్లో రాష్ట్రం విడిచివెళ్లేలా ప్రజలు తరిమికొడతాన్నారు. టీడీపీ హయంలో జన్మభూమి కమిటీ సభ్యులు నరరూప రాక్షసుల్లా వ్యవహరించాని విప్ మండిపడ్డారు. రాష్ట్రంలో 175 సీట్లకు గాను 23 చోట్ల మాత్రమే గెలిచారంటే దానికి కారణం జన్మభూమి కమిటీలేనన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రానికి గృహనిర్మాణశాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన కాలవ శ్రీనివాసులు కనీసం సొంత నియోజకవర్గంలో పేదల సొంతింటి కల నెరవేర్చలేక పోయాడని విప్ కాపు ఆరోపించారు. డబ్బా సెల్ఫీలతో మళ్లీ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుడన్నారు. అనంతరం వలంటీర్లను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం. వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహసీల్దార్ ఈశ్వర్‌రెడ్డి, డీటీ బసవకుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సరుకులు సక్రమంగా అందించాలి

కళ్యాణదుర్గం : ప్రతి రైస్ కార్డుదారుడికీ రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని ఆర్డీఓ నిశాంత్ రెడ్డి సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గురువారం డివిజన్ స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ఇప్పటి వరకూ చౌక ధాన్యపు డిపోల్లో కార్డు దారుల వేలిముద్రల ఆధారంగా రేషన్ సరుకులు అందించేవారన్నారు. ఈ విధానంతో వృద్ధులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డుదారులకు ఐరిస్ ద్వారా రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగానే డివిజన్‌లోని ఎండీయూ ఆపరేటర్లకు ఐరిస్ యంత్రాలను అందించామన్నారు. సరుకులను కార్డుదారులకు సక్రమంగా అందించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కణేకల్ తహసీల్దార్ రజాక్‌వలి, డిప్యూటీ తహసీల్దార్లు సూర్యప్రతాప్, నాగరాజు, సీఎస్‌డీటీలు సుబ్రమణ్యం, శ్యాంరాయ్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలసిన జూపూడి



జూపూడితో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ఉరవకొండ: వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ స్వగృహంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ సోషల్ జస్టిస్ జూపూడి ప్రభాకర్ గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులతో కలిసి తేనేటి విందులో జూపూడి పాల్గొన్నారు. అనంతరంవారు రాష్ట్ర రాజకీయాలతో పాటు ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధిపై చర్చించారు.

దర్గాలో ఫాతేహాలు

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరు సర్మస్ హుసేన్సీదర్గాలో గురువారం భక్తులు దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. అలాగే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

శెట్టూరు: మండలంలోని కైరేవు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ ఇటుకనాలప్ప క్రికెట్ టోర్నమెంట్ 'ను సర్పంచ్ లక్ష్మీదేవి ప్రారంభించారు. సింగిల్ విండో మెంబర్ గొర్ల గంగాధర, నాయకులు హనుమంతరాయుడు, శ్రీరాములు, వీఆర్‌ఓ శ్రీనివాసులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. విన్నర్ జట్టుకు రూ.20 వేలు, రన్నర్ జట్టుకు రూ.10 వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మంటల్లో పడి వ్యక్తికి గాయాలు

కుందుర్పి: మండలంలోని బెస్తరపల్లికి చెందిన నాగరాజు అనే వ్యక్తి మంటల్లో పడి తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం సాయంత్రం తన ఇంటి చుట్టు పక్కల ఉన్న చెత్తాచదారాన్ని కాల్చి వేస్తుండగా ప్రమాదవ శాత్తు మంటల్లో పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అనంతపురానికి తరలించారు.

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం



వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి

వజ్రకరూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించడం ఖాయమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, యువ జన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని వారు ఘనంగా ప్రారంభించారు. .అనంతరం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వైఎస్సార్‌సీపీజెండా ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాల్లో వైఎ స్సార్‌సీపీ జెండా ఎగరడం తథ్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారన్నారు. సీఎం అమలుచేస్తున్న సంస్కరణల పట్ల ప్రజలు సంతోషంతో ఉన్నారని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమఫలాలు అందుతున్నాయన్నారు. వచేచ ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రజల చేతిలో మరోమారు భంగపాటు తప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్రకార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, మం డల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి వశికెర రమేష్, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచు మోనాలిసా, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్ రెడ్డి, ఎంఎల్‌ఓ తేజేశ్వరరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిదంబరి, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

కళ్యాణదుర్గం/కంబదూరు/శెట్టూరు: రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉష శ్రీచరణ్ శుక్రవారం కళ్యాణదుర్గం, శెట్టూరు, కంబదూరు మండలాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం ఓ ప్రకటన విడుదలైంది. ఉదయం 6 గంటలకు శెట్టూరు మండల కేంద్రంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ పాల్గొంటారు. 11 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణంలో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో మంత్రి హాజరుకానున్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు కంబదూరు మండలంలోని పాళ్లూరు, వెంకటంపల్లిలో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి హాజరు కానున్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు, కార్యదర్శులు తప్పక హాజరు కావాలని మంత్రి కార్యాలయం పేర్కొంది. కంబదూరు, శెట్టూరు మండలాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ కంబదూరు మండల కన్వీనర్ బాలరాజు యాదవ్, శెట్టూరు ఎంపీపీ లక్ష్మీదేవి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ టి. తిమ్మరాజమ్మ కోరారు.

సంక్షిప్త సమాచారం

విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు నేడు భూమిపూజ

రాయదుర్గం: పట్టణంలోని శాంతినగర్ సమీపాన 13/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ చేయనున్నట్లు విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. ఇప్పటికే గుమ్మఘట్ట మండలం 75 వీరాపురం వద్ద సబ్‌స్టేషన్ ఏర్పాటుకు నిర్మాణపనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని మరిన్ని చోట్ల సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు.

నేడు 'వలంటీర్లకు వందనం'

వజ్రకరూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు గ్రా మ వలంటీర్లకు వందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ రమావత్ దేవి, ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్య అతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరై వలంటీర్లకు అవార్డులను ప్రదానం చేస్తారన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యం

కణేకల్లు: ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యమని మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కణేకల్లులో గురువారం పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, నాయకులు పెద్దదేవర మాబుపీరా, మారెంపల్లి మారెన్నలతో కలిసి ఆయన మాట్లాడారు. మండలాభివృద్ధికి విప్ కృషి మరువలేనిదన్నారు. విప్ సహకారంతో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

వజ్రకరూరు: పేదవాడి సొంతింటి కలను నేరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో గ్రామానికి చెందిన ప్రసాద్, మరియమ్మ ద ం పతుల నూతన గృహాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచు మోనాలిసా తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ పూర్వ అధ్యక్షులకు సన్మానం

ఉరవకొండ: పట్టణంలో 2008 ప్రారంభమైన లయన్స్ క్లబ్ సేవలను కొనియాడుతూ అప్పటి నుంచి క్లబ్‌కు అధ్యక్షులుగా వ్యవహరించిన వారిని గురువారం ఉరవకొండ లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా క్లబ్ పూర్వ అధ్యక్షులు పీజీఎస్ నూర్‌మహ్మద్, డాక్టర్ నారాయణస్వామి, గణేష్‌బాబు, జీకే శ్రీధర్, నాగేశ్వరావు, కొమ్మసాని బాలచంద్ర, సత్తెన్న, విశ్వనాథ్‌ను సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. ప్రస్తుత అధ్యక్షుడు సప్తగిరి మల్లికార్జున మాట్లాడుతూ క్లబ్ సేవలు కొనసాగిస్తామన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్యశిబిరాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తన వేరుశనగ అందజేస్తాం

గుమ్మఘట్ట: రైతులకు ప్రభుత్వం నాణ్యమైన విత్తన వేరుశనగ అందిస్తుందని ఏడీఏ లక్ష్మానాయక్ తెలిపారు. మండలంలోని భూపసముద్రం ఆర్బీకేలో విత్తన వేరుశనగ నాణ్యతను గురువారం ఏడీఏ పరిశీలించారు. నియోజకవర్గంలోని రాయదుర్గం, గుమ్మఘట్ట, బొమ్మనహాళ్, డి.హిరేహాళ్, కణేకల్లు మండలాల్లోని 35 ఆర్బీకే కేంద్రాలకు 350 క్వింటాళ్ల విత్తన వేరుశనగ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకమునుపే ప్రభుత్వం ముందస్తుగా విత్తన వేరుశనగను ఆర్బీకేల్లో సిద్ధంగా ఉంచిందన్నారు. కార్యక్రమంలో ఏఓ నిర్మల్‌కుమార్, సర్పంచ్ అనిల్, రైతులు గంధవీడి తిప్పేస్వామి, హంపన్న, సిద్ధవీర, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలి

కళ్యాణదుర్గం: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని వీసీకే, భారతీయ అంబేడ్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి మండల రమేష్ సూచించారు. స్థానిక టీ సర్కిల్ సమీపంలో గురువారం మార్క్ హాస్పిటల్ సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు అమర్, మహేష్, వర్షిణి 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వీసీకే, అంబేడ్కర్ సేన కమిటీ సభ్యులు మారెన్న, నాగరాజు, మల్లేష్, పవన్, గోపాల్, చెనమల్ల, రాజు, మునిస్వామి, శ్రీరామ్, గణేష్, హనుమంత, బ్యాంక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

కంబదూరు: మండలంలోని రాళ్లపల్లిలో సర్పంచ్ అమరేంద్ర ఆధ్వర్యంలో శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ సహకారంతో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక ఆర్డీటీ పాఠశాలలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ నిర్వహించిన శిబిరంలో 30 మందికి కంటి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదెప్ప, తలారి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చి వార్షికోత్సవం

కంబదూరు: మండల కేంద్రంలోని సీఅండ్‌ఐజీ మిషన్ చర్చి వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్య ప్రసంగీకుడు రెవరెండ్ రాంబాబు బైబిల్ సందేశాన్ని బోధించారు. అనంతరం పాస్టర్లు, సంఘ పెద్దలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు ఎజ్రా, సువర్ణరాజ్, జేమ్స్, సంఘ పెద్దలు ప్రభాకర్, జోషఫ్‌రెడ్డి, జోయెల్, విల్సన్, జయరాజు, కుమార్, బాబు, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ నాయకుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆవు మృతి

గుమ్మఘట్ట: మండలంలోని పూలకుంటలో పిడుగుపాటుకు ఆవు మృతిచెందింది. శుక్రవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఆ సమయంలో పిడుగు రాలడంతో రైతు గంగిరెడ్డి తన ఇంటి ఎదుట కట్టి ఉంచిన పాడి ఆవు మృతి చెందింది. ఘటనతో రూ.50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, గుంటూరు
DISTANCE EDUCATION (Semesterwise)
Study Centre & Exam Centre : 485 - రాయదుర్గం
కోర్సులు: BA, B.Com, BBA - All Groups (3 Years)
MA, M.Com, MHRM, MSW All Groups (2 Years)
B.L.I.Sc, M.L.I.Sc లైబ్రరీ కోర్సులు (1 year)
B.Sc. All Groups, M.Sc. (Maths) ఆంధ్రా యూనివర్శిటీ
వివరాలకు: మాధవి బ్రాతెల్స్ బిల్డింగ్, 2వ అంతస్తు, లక్ష్మీ బజార్, అనంతపురము మెయిన్ రోడ్డు, రాయదుర్గం -515 865
8639625668, 8333085320

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
రాయదుర్గం డివిజన్
9010470185, 9010006852, 9010223701